REGD. NO. M. 3152

10-7-53 శుక్రవారం

ESTD: 1930

# జమీన్‌రైతు

THE ZAMIN RYOT. NELLORE.

2 అణాలు

| సంపుట 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 28 |
|---|---|---|



సొసైటీపిక్చర్సువారి "ప్రపంచం"లో ఒక దృశ్యం

## ఆగ్రాలో అఖిల భారత కాంగ్రెస్ సర్వసభ్యసమావేశం

★

ప్రజలకు వుత్సాహం లేదని, అది ఎలాంటిమార్పు తీసుకురాలేదనే భావం ప్రజలలో వున్నదనే యథార్థాన్నయినా ఆగ్రా సమావేశం గుర్తించినందుకు అభినందించాలి.

కొందరు సభ్యులు వెలిబుచ్చినట్లు భూసం

# మనసున్నదంటే లాభంలేదు; మార్గాలు వెతకాలె

అఖిలభారత కాంగ్రెసు సమావేశం 6, 7 తేదీలలో రెండు రోజులపాటు సమావేశమైంది.

సమావేశమై ఏమి చేసింది అంటే నిలంధ వాటిని అంగీకరించింది; కేంద్రప్రభుత్వ నిర్ణయాలపై కాంగ్రెసు ముద్రవేసింది.

అన్ని సమావేశాల్లాగే ఆగ్రా సమావేశం కూడా ప్రజలలో, కాంగ్రెసువాదులలో ఎలాంటి వుత్సాహాన్ని కలిగించలేకపోయింది, ప్రత్యేకంగా ఏ నూతన విశేషమూ యివ్వలేకపోయింది.

అంతర్జాతీయ సమస్యలపై తీర్మానాలు చేయవలసిందే, కాని సామాన్య ప్రజలకు వాటితో అవసరంలేదు. సామాన్య ప్రజలేమిటి, దేశంలో అందరూ, కాంగ్రెసువాదులు సహితం వాంఛిస్తున్నది ప్రజల జీవిత ప్రమాణం పెంపొందుటకు తీసుకోవలసిన చర్యలగూర్చి కాంగ్రెస్ సంఘం ప్రభుత్వాలకు ఏమి ఆదేశం యివ్వబోతున్నది అని! అది తప్పు. ఆగ్రా సమావేశం అన్నీ చేసింది.

నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడే విధంగా పంచవర్ష ప్రణాళికను సవరించాలని, భూసమస్యను సత్వరం పరిష్కరించాలని, కుటీర పరిశ్రమలను ప్రోత్సహించాలని, గ్రామాభ్యుదయాన్ని సాధించాలని ఆగ్రా సమావేశం తీర్మానించింది. లాల్ బహదూర్ శాస్త్రి పై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చెప్పినట్లు, ఈ సంస్కరణలన్నీ, ఈ మార్పులన్నీ ఏక సమయములో, కన్నుమూసి కన్ను తెరచేలోగా జరగాలని ఎవ్వరూ కోరరు. ఇరవై సంవత్సరాలు గాదు, ముప్పయి సంవత్సరాలలో అభ్యుదయం సాధింపబడినా సంతోషమే. కాని దానికి ప్రారంభం, కృషి యిప్పటినుండి జరగాలగదా! మన ప్రథమ పంచవర్ష ప్రణాళికనుచూస్తే ఎవరికైనా ఆ ఆశ కలుగుతుందేమో చూడండి! పంచవర్షాల్లో, మూడు సంవత్సరాలు దాటిపోయినా ప్రజల జీవన ప్రమాణ పెంపకానికి తగిన కృషి జరుగుతున్నట్లు ఎవరైనా భావిస్తున్నారా? కేవలం రాష్ట్ర ప్రభుత్వాలు మామూలుగా అమలు జరిపే అభివృద్ధికార్యాలకు సహా కరించి, అదొక ప్రణాళికన్నారుగాని, నిర్దుష్టమైన ఆశయంతో ప్రణాళిక రూపొందింపబడలేదు. పంచవర్ష ప్రణాళిక సమగ్ర రూపం ప్రజలకు తెలియకముందే రెండు సంవత్సరాలు గడిచిపోయాయి! ఇక ఆ ప్రణాళికపట్ల ప్రజలకు శ్రద్ధ, ఉత్సాహం ఎలావుంటాయి? ప్రణాళికపట్ల

స్కరణలు జరగాలని చెబితే చాలదు. నిర్దుష్టమైన సూచనలతో, కాల నిర్ణయంపెట్టి, ఆ గడువులోగా అన్ని రాష్ట్రాలు ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించే విధంగా అఖిల భారత కాంగ్రెసు సంఘముండాలి. కాని ఏ. ఐ. సి. సి. నేడు ఆ స్థితిలో లేదు. కేవలం ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినతర్వాత దానికి కాంగ్రెసు ఆమోదం పొందడం జరుగుతున్నదే గాని, విధానాల విషయంలో, పార్టీ ఆదేశాన్ని ముందుగా తీసుకోవడం జరగడంలేదు. కాంగ్రెసులో అధికారంలో వున్నవారి ప్రాబల్యం ఎక్కువగా వున్నది. ఆ పరిస్థితి పోనిదే కాంగ్రెస్ ప్రజల విశ్వాసాన్ని చూరగొనలేదు.

భూసంస్కరణల విషయం తీసుకోండి. ఈ విషయంలో ఎన్ని సంవత్సరాలనుండి తీర్మానాలు ఆమోదిస్తున్నది కాంగ్రెసు సంఘంలో



అయిదు సంవత్సరాలనాడు చేసిన తీర్మానమే, ఈనాడు చేస్తే ఎవరికి సంతృప్తి కలుగుతుంది? రాజేంద్రప్రసాద్ కాంగ్రెసు అధ్యక్షుడుగా వుండగా భూసంస్కరణలపట్ల చూపిన పూనిక శ్రద్ధగూడా యీనాడు చూపలేకపోయారు. ఆనాటికి యీనాటికి ఎలాంటి పురోభివృద్ధి లేదు. ఇక మన వాగ్దానాలను ప్రజలు విశ్వసించడం ఎట్లా?

హైదరాబాద్ లాంటి అభివృద్ధికర సంస్కరణలను ఎక్కువ సమర్థించలేముగాని, విశ్వనాథదాస్ చెప్పినట్లు వాటి విరం సత్యాలను తెలియాలిగదా!

యిన్ని సంవత్సరాల తర్వాతకూడా సాధారణ తీర్మానాలతోనే కాంగ్రెసు సంతృప్తిపడడము విచారకరం. భూసంస్కరణలాంటి విషయంలో మరుకుగా వ్యవహరించి తీర్మానాలు వెంటనే చేయకుంటే, ఓటర్లముందు జవాబు చెప్పి సమాధానం చెప్పుకోవలెను. అధికారంలో లేని కాంగ్రెసువాదులు నాయకులపై ఒత్తిడితెచ్చి, వారి మెడలువంచి కార్యాలు సాధించుకోవలసివుంటుంది. కేవలం చేదల సంఘ పరిపంగాగడం, దానివల్ల దేశానికే నష్టముప్ఫ వుంటుంది. కాంగ్రెసుకు అభ్యుదయపథంలో సంస్కరణలు చేయాలనే మనసువుంది. కాని మనసువుంటే ప్రయోజనమేమి? వాటిని ఆచరణలో పెట్టుటకు మార్గాలు అన్వేషించాలె.

● తరువాత 6 వ పేజీలో

## ఆంధ్రదేశంలో మరొక రాజకీయపార్టీ – పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ స్థాపన

ఆంధ్రలో పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ అనుపేర ఒక క్రొత్త రాజకీయపార్టీ అవతరించింది. ఈ పార్టీ సంస్థాపకులు స్వతంత్ర శాసనసభ్యులైన వావిలాల గోపాలకృష్ణయ్యగారున్నూ, జి. సి. కొండయ్యగారున్నూ, చిత్తూరు జిల్లావాసి రాటకొండ నరసింహారెడ్డిగారు, కర్నూలువాసి వై. స్వామిరెడ్డిగార్లట. వీరంతా మాజీ కమ్యూనిస్టు ప్రముఖులు.

ఆంధ్రదేశములో ఇప్పుడున్న ముఖ్య రాజకీయ పార్టీలైన కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలు రెండున్నూ నిరంకుశధోరణుల్లో వ్యవహరిస్తున్నాయని, ఈ పార్టీల నాయకులు ఆంధ్రదేశ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన రాజకీయార్థిక విధానాలను అవలంబించుటలేదని, ఈ రెండు రాజకీయపార్టీలలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలు పూర్తిగా నశించాయని, యిది ఆ పార్టీల నాయకత్వధోరణులలో ప్రతిబింబిస్తున్నదని, ఒకవైపు తన అనుచరబృందాన్ని చుట్టూ చేర్చుకొని "సంజీవరెడ్డి కైవారం" అనే నినాదాలతోను, మరొకవైపు హుర్రా! కా॥ ప్రకాశ్ రాజేశ్వరరావు, హుర్రా! కా॥ ప్రకాశ్ సుందరయ్య అనే కేవలవ్యక్తి నిరంకుశ ధోరణితో వ్యవహరిస్తూ "కేవలీరవాయు ప్రజాస్వామ్యాన్ని" మాత్రమే అవలంబించకపోతున్నారని, ఆంధ్రలో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను నెలకొల్పనిమిత్తం కొత్త పార్టీ రాజ

● తరువాత 6 వ పేజీలో

ఏమి తిని సెపితివి
కపితము-అలసని పెదనా?

అని ఒకనాడు ఏకటకవి తెనాలిరామలింగడు చకితుడైనాడట. అల్లసానిపెద్దన మా పెద్దలు తయారుచేసిన నేతిమిఠాయిని తప్పక తినియుండవలెను. లేనిచో అంత పెద్ద కవిత్వమును చెప్పియుండలేరు. అసలు తెనాలిరామలింగడు మా నేతిమిఠాయి తినియుండినచో పెద్దన ఏమితిని కవితమువెప్పినది జ్ఞాపకమునకు వచ్చియుండెడిది. కావున బుద్ధిబలం కావాలంటే మా నేతిమిఠాయి మీరు తినవలెను

పాలకోవా — శేరు — రు 1—4—0

ఎంతకాలం ఉంచినా చెడనిది మా నేతిమిఠాయి - అసలు నేతితో తయారు చేయబడును.

శ్రీ రమణా నేతిమిఠాయిస్టాల్

రంగనాథం అండ్ సన్సు ఎదుట - ట్రంకురోడ్డు - నెల్లూరు




Edited, Printed and Published by N. Sree Rama Murthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.